ప్రజాశక్తి

శుక్రవారం 2 డిసెంబర్ 2022 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

బీమాపై రిలయన్స్ డేగ కన్ను

గ్రామాల్లో కంపెనీ ప్రతినిధుల పర్యటన - పంట కోత ప్రయోగాల పరిశీలన

బెల్లంకొండ మండలంలో పంటకోత ప్రయోగం చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం (పిఎంఎఫ్‌బివై) అమలులో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాకు రిలయన్స్ బీమా కంపెనీకి (ఆర్‌జిఐసిఎల్) నోడల్ ఏజెన్సీగా అప్పగించారు. ఒక్కో జిల్లాకు ఒక్కో కంపెనీకి బీమా చెల్లింపులు బాధ్యత అప్పగించినట్టు అధికారులు తెలిపారు. వరి, ఇతర ఆహార ఉత్పత్తులకు సంబంధించిన పంటల పరిశీలనకు ఆ కంపెనీ ప్రతినిధులు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. వరి, మినుము, పెసర తదితర పంటలను పరిశీలిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయ, ప్రణాళిక శాఖ అధికారులు నిర్వహించే పంట కోత ప్రయోగాలకూ కంపెనీ ప్రతినిధులు నేరుగా హాజరవుతున్నారు. సగటు దిగుబడి, గతేడాది వచ్చిన దిగుబడి, ఎంత విస్తీర్ణంలో సాగైంది తదితర వివరాలను వారు సేకరిస్తున్నారు.

ప్రధానంగా ఖరీఫ్‌లో సాగు చేసిన వరికి అధిక వర్షాల వల్ల జరిగిన నష్టంపై పూర్తి స్థాయిలో నిర్ధారణ చేయకపోవడం వల్ల ఈ సారి ఎంత మందికి బీమా వస్తుందనేది స్పష్టత రాలేదు. వర్షాల వల్ల జరిగిన

2లో

కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - నాదెండ్ల

అప్పుల బాధ తాళలేక కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని తూబాడులో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గడ్డం ఆంజనేయులు (45) తనకున్న అరెకరం సొంతపొలంతోపాటు మరికొంత కౌలుకు తీసుకుని సాగు చేస్తుంటాడు. వ్యవసాయమే జీవనాధారమైన ఆంజనేయులు అప్పులు చేసి మరి సాగు చేస్తున్నాడు. ప్రతిఏడూ నష్టాలు వస్తుండడంతోపాటు ఈ ఏడాది కూడా పత్తి సాగు చేయగా వర్షాలకు పైరు దెబ్బతింది. దీంతో అప్పులు ఎలా తీర్చాలనే తీవ్ర మానసిక ఆందోళనకు గురైన ఆంజనేయులు గురువారం తన ద్విచక్ర వాహనంపై తన ద్విచక్ర వాహనంపై తూబాడు నుండి గురిజవోలు వైపు వెళ్లాడు. ఎన్ఎస్‌పి కాల్వ సమీపంలోని ఓ పత్తి పొలంలో ఆంజనేయులు పడిపోయి ఉండడాన్ని గమనించిన కొందరు కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. వారు హుటాహుటిన అక్కడికొచ్చి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. పురుగుల మందు వాసన వస్తుండడంతో అది తాగి ఉంటాడని నిర్ధారణకు వచ్చారు. ఇది తెలిసిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఆవుల భాస్కరరావు కేసు నమోదు చేశారు.

సత్తెనపల్లిలో తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న భవన నిర్మాణ కార్మికులు, నాయకులు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కోర్కెల దినోత్సవం సందర్భంగా ఆందోళనలు, వినతులు

పత్తి పొలాలను పరిశీలిస్తున్న పల్నాడు కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే శంకరరావు

సిక్సర్ దిగుబడి క్వింటా కూడా లేదు..

- నివేదికలకు, పొలాల్లో పరిస్థితికి తేడా ఉంది
- తాళ్ల చెరువులో పత్తి పొలాలను పరిశీలించిన కలెక్టర్ - రైతులకు న్యాయం చేస్తామని హామీ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పురోగతి లేని హెచ్‌ఎంలపై చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

నాడు-నేడు రెండో దశలో పాఠశాలల్లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. ఆశించిన స్థాయిలో పనులు పురోగతి లేని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఇఇలు నిరంతరం పర్యవేక్షించాలని, పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రధానోపాధ్యాయులపై చర్యలకు సిఫార్సు చేస్తూ నివేదికలు అందించాలని సూచించారు. పేదలందరికీ ఇళ్ల పథకం, స్పెషల్ సమ్మరీ రివిజన్-2023, సచివాలయ సేవలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, మన బడి

2లో

ప్రచారంలోనే ధాన్యం కొనుగోలు

సమావేశంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

- తక్కువ ధరకే దళారుల పాలవుతున్న పంట
- కేంద్రం బాటలోనే నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- శాంతి యుత నిరసనలపైనా నిర్బంధం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం కొనుగోలు ప్రచారానికే పరిమితమైందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య అన్నారు. ప్రశ్నించే గొంతుకలను రాష్ట్రంలోని వైపిపి ప్రభుత్వం నొక్కి పడుతోందని, రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును హరిస్తోందని విమర్శించారు. సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సమావేశంలో స్థానిక కోటప్పకొండ రోడ్డులోని ఆ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి అధ్యక్షత వహించగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రం బాటలోనే రాష్ట్ర ప్రభుత్వమూ నడుస్తోందని, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ వాటికి నిరసన తెలుపుతున్న వారిపై అప్రజాస్వామిక పద్ధతిలో వ్యవహరిస్తోందని అన్నారు. బకాయిల విడుదల, సిపిఎస్ రద్దు కోసం ఉపాధ్యాయులు శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్నారని, వీటికి పోలీసులు అనుమతిచ్చినా అదే

2లో

కూలీల ట్రాక్టర్ బోల్తా - ఆరుగురికి తీవ్ర గాయాలు

2 లో

పురోగతి లేని హెచ్‌ఎంలపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

నాడు-నేడు పనుల పురోగతిపై ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, గృహ నిర్మాణం, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, ఎంఇఒలతో కలెక్టరేట్ నుండి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. పేదలందరికీ ఇళ్ల పథకం లేఅవుట్లలో నిర్మాణాలు వేగవంతమయ్యేలా ప్రత్యేకాధికారులు, మండల అధికారుల బృందం నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిర్మాణ లక్ష్యాలను నిర్దేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు చేసిన పనులను వెంటనే గ్రౌడింగ్ చేయాలని, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇప్పటికి వివిధ కారణాలతో నిర్మాణాలు ప్రారంభం కాని భవనాలను బుధవారం నాటికి బిబిఎల్ స్టేజికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిఆర్ఒ కె.చంద్రశేఖరరావు, జెడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ కల్లెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, ఆర్‌డిఒ ప్రభాకరరెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ సాయినాథ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రచారంలోనే ధాన్యం కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులను అడ్డు పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు దిగుతోందని మండిపడ్డారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రచారానికే పరిమితమైందని, దళారుల అవతారమెత్తిన మిల్లర్లు తక్కువ ధరకు రైతుల ధాన్యాన్ని కొనేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఆర్‌బికెల ద్వారా ధాన్యాన్ని ప్రభుత్వమే కొని మిల్లర్లకు విక్రయించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంలో కీలకమైన కౌలు రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని, అరకొర గుర్తింపు కార్డులిచ్చి సరిపెడుతున్నారని మండిపడ్డారు. కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇవ్వాలని కోరారు. రాజధాని వివాదానికి స్వస్థి పలికి అమరావతి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం ఎందుకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల సమస్యలపై సిపిఎం నిత్యం పోరాడుతుందని ఉద్ఘాటించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, వై.రాధాకృష్ణ, ఎస్.ఆంజనేయ నాయక్, నాయకులు గద్దె చలమయ్య, పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కేటాయింపులో రాజకీయం : లోకేష్

ప్రజాశక్తి- దుగ్గిరాల

పార్టీల పరంగానే ఇళ్ల స్థలాలు కేటాయించారని తాము టిడిపికి ఓట్లు వేసినందుకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని మండలంలోని మోరంపూడి గ్రామానికి చెందిన మహిళలు టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం సాయంత్రం మోరంపుడి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో గత 20 ఏళ్ల నుండి డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్ గట్టుమీద నివాసముంటున్న కుటుంబాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గ్రామంలో పార్టీ జెండా ఎగురవేసి పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత, మండల కార్యదర్శి తాళ్ల అశోక్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి జి.వెంకటరావు, టి. సీతారామయ్య ,శ్రీనివాసరావు, శివకుమార్, షేక్ బాషా , నరేంద్ర ,ఉన్నం ఝాన్సీ ,మాధురి తదితరులు పాల్గొన్నారు.

కూలీల ట్రాక్టర్ బోల్తా

ఆరుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-క్రోసూరు

పత్తి తీతల కోసం 30 మంది కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడి 21 మందికి గాయాలవగా వీరిలో ఆరుగురికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రమైన క్రోసూరులోని సెయిట్ ఆన్స్ పాఠశాల వద్ద గురువారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. మండలంలోని అస్నానాబాద్‌కు చెందిన కూలీలు కొద్దిరోజులుగా పత్తి తీత పనుల కోసం ఇతర గ్రామాలకు కూలీకెళ్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం విప్పర్ల గ్రామానికి 30 కూలీలు ట్రాక్టర్‌లో వెళ్తున్నారు. క్రోసూరులోని సెయింట్ ఆన్స్ పాఠశాల వద్దకు రాగానే ఎదురుగా ఆటో వచ్చింది. దాన్ని తప్పించే క్రమంలో ట్రాక్టర్‌ను డ్రైవర్ రోడ్డు మార్జిన్‌కు తిప్పడం, ఆ మార్జిన్‌లో ఉన్న గుంతలోకి ట్రాక్టర్ టైర్లు వెళ్లడంతో ట్రాక్టర్ బోల్తా పడింది. ఇది గమనించిన స్థానికులు పరుగున అక్కడికి చేరుకుని క్షతగాత్రులను ఆటోలో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ట్రాక్టర్ ట్రక్కు పైనబడి కొందరికి తీవ్ర గాయాలు కావడంతో ప్రాథమిక చికిత్స అనంతరం సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. క్షతగాత్రులను ఎమ్మెల్యే నంబూరుశంకరరావు పరామర్శించారు. అన్ని విధాలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

బీమాపై రిలయన్స్ డేగ కన్ను

(మొదటి పేజీ తరువాయి)

నష్టం అంచనా వేయడానికి ప్రస్తుతం జిల్లాలో వరి పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి పొలాల్లో జిల్లా మొత్తం మీద 512 ప్రదేశాల్లో పంట కోత ప్రయోగాలు చేయాలని వ్యవసాయ, ప్రణాళిక అధికారులు నిర్ణయించగా ఇప్పటి వరకు 60 ప్రదేశాల్లో నిర్వహించారు. సగటు దిగుబడి ఎకరాకు 35 నుంచి 40 బస్తాల (బస్తా : 75 కిలోలు) వరకు వస్తున్నట్టు అంచనా వేస్తున్నామని వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. పంట కోత ప్రయోగాలకు వ్యవసాయ, ప్రణాళిక శాఖ అధికారులతో పాటు రిలయన్సు బీమా కంపెనీ ప్రతినిధులూ హాజరయ్యారని ఆయన తెలిపారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయనున్నారు. గత అక్టోబరులో అధిక వర్షాల వల్ల కొన్ని ప్రాంతాల్లో వరికి నష్టం జరిగిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నష్టం ఎంత మేరకు జరిగిందనేది స్పష్టత రాలేదు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం అక్టోబరులో 129.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 215.2 మిల్లీ మీటరర్లు నమోదైంది. ఈ ప్రభావం వల్ల కొన్ని ప్రాంతాల్లో వరి, పత్తి, మిర్చి పంటలకు నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో దిగుబడులపై అధిక వర్షాల ప్రభావం ఎంత వరకు ఉంటుందనేది ఇంకా స్పష్టత రాలేదు. వరికి కూడా అపార నష్టం ఉంటుందని అంచనా వేసినా తరువాత పైరు నిలదొక్కుకుని సాధారణ దిగుబడి వస్తుందని అధికారులు చెబుతున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని కాకుమాను, పెదనందిపాడు మండలాల్లో స్వల్పనష్టం జరిగిందని అంచనా వేసినట్టు తెలిసింది. గురువారం అధికారులు చేబ్రోలు మండలం శలపాడులో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. సగటున ఎకరాకు 35 బస్తాలు తగ్గకుండా దిగుబడి వస్తుందని అంచనా వేశారు. జిల్లాలో 1.55 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా 5.60 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ప్రస్తుతం డెల్టాలోని కొన్ని గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి. వచ్చేవారం నుంచి వరి నూర్పిళ్లుముమ్మరమవుతాయని భావిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

'సిక్సర్' దిగుబడి క్వింటా కూడా లేదు..

నివేదికలకు, పొలాల్లో పరిస్థితికి తేడా ఉంది

తాళ్ల చెరువులో పత్తి పొలాలను పరిశీలించిన కలెక్టర్ - రైతులకు న్యాయం చేస్తామని హామీ

ప్రజాశక్తి - అచ్చంపేట

డిఎన్ఎ పరీక్ష నిర్వహించి క్షేత్ర స్థాయిలో నివేదికల అనంతరం రైతులకు న్యాయం చేస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హామీనిచ్చారు. సిక్సర్ పత్తి విత్తనాలు వేసి నష్టపోయిన మండలంలోని తాళ్లచెరువుకు చెందిన 200 మంది రైతులు ఇటీవల 'స్పందన'లో ఫిర్యాదు చేసి తమను ఆదుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్, ఎమ్మెల్యే గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు, స్థానిక ఎమ్మెల్యే తమకు ఫిర్యాదు చేయడంతో పరిశీలనకు వచ్చామన్నారు. గ్రామానికి చెందిన రైతులు పదెకరాల పొలంలో రెండు రకాల పత్తి విత్తనాలు నాటారని, ఒక రకానికి చెందిన పొలంలో ఎకరాకు 8-10 క్వింటాళ్ల దిగుబడి రాగా, సిక్సర్ కంపెనీ విత్తనాలు నాటిని పొలాల్లో క్వింటాళ్ కూడా లేనట్లు గుర్తించామని చెప్పారు. రైతుల ఫిర్యాదు మేరకు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు నివేదికలు అందించారని, విత్తనాల్లో నాణ్యత లేదని చెప్పలేమంటూ నివేదికలో పేర్కొన్నారని తెలిపారు. అయితే వాస్తవంగా మాత్రం తేడాను తాము గమనించామని తెలిపారు. ఈ నేపథ్యంలో విత్తనాల నాణ్యతపై డిఎన్ఎ పరిశీలనకు పంపుతామని, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకూ విషయం తెలియజేస్తామని చెప్పారు. శాస్త్రవేత్తలు, అధికారులు, బాధిత రైతులతో కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ సలహా మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా కంపెనీ ప్రతినిధులు, డీలర్లు మాట్లాడే తీరు సరిగా లేదని కలెక్టర్‌కు రైతులు ఫిర్యాదు చేశారు. వారిపైనా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగా కావేరి రకానికి చెందిన సిక్సర్ పత్తి విత్తనాలు వేసి నష్టపోయిన బాధిత రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై సిఎం కలిసి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. బాధ్యులైన అధికారులపై చర్యలూ తీసుకోవాలన్నారు.

చిల్డ్రన్స్ హోమ్‌లో అన్నదానం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్: ఎంటిఎంసి పరిధిలోని ఆత్మకూరు పిజిఎం చిల్డ్రన్స్ హోమ్ ఆశ్రమ విద్యార్థులకు గురువారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఆర్ఐ కళ్యాణ్ చక్రవర్తి తనయుడు విభవరామ్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. విద్యార్థులకు సబ్బులు, పేస్టులు, కొబ్బరినూనె,పౌడర్‌తో పాటు మరో ఐదు రకాల వస్తువులను అందజేశారు. మంగళగిరి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బి.దయాకర్, బియ్యపు శ్రీను, ఎన్ .శంకర్, రాజేష్, కళ్యాణ్, మహేష్, మధు, సాయి, ఆశ్రమం ఫౌండర్ జాలాది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు యార్డ్ చైర్‌పర్సన్ సీత కృతజ్ఞతలు

ప్రజాశక్తి- తెనాలి:తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన అవుతు సీత గురువారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను స్థానిక లెక్చరర్స్ కాలనీ లోని వైసిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి కతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని కొల్లిపర మండలానికి యార్డ్ చైర్ పర్సన్ పదవి కేటాయించటం పై ఆమెతో పాటు వచ్చిన గ్రామస్తులు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యార్డు అభివృద్ధికి, రైతు ప్రయోజనాల కోసం కృషి చేయాలని సూచించారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రాజుపాలెం

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మతి చెందిన ఘటన మండల కేంద్రంలోని రాజుపాలెం కోల్డ్ స్టోరేజ్ వద్ద రైలు ట్రాక్ పై గురువారం చోటు చేసుకుంది. మృతదేహం ఒంటిమీద బట్టలు లేకుండా గుర్తు పట్టని స్థితిలో ఉంది. మృతదేహాన్నీ గుంటూరు రైల్వే పోలీసులు సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాలు కోసం రైల్వే ఏఎస్ఐ వెంకట్రావును సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

అనుమతుల్లేని వాహనాలకు జరిమానా

ప్రజాశక్తి - యడ్లపాడు

అనుమతులు లేకుండా వెళుతున్న మూడు గ్రానైట్ లోడు లారీలు, కంకర లోడు కలిగిన వాహనాలను పల్నాడు జిల్లా మైనింగ్ విజిలెన్స్ అధికారులు గురువారం యడ్లపాడు గ్రామ పరిధిలోని హైవేపై పట్టుకున్నారు. వాహనాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించామని ఏడీ కొండారెడ్డి తెలిపారు. గ్రానైట్ లోడు లారీల యజమానులకు రూ.5.20 లక్షలు, కంకర లోడు లారీ యజమానికి రూ.15 వేలు జరిమానా విధించినట్లు ఏడీ కొండారెడ్డి గురువారం తెలిపారు.

రేపు అడగండి చెప్తాంలో 'మాటకి మౌనానికి మధ్య'

ప్రజాశక్తి- తెనాలి

ప్రజల శ్రేయస్సు కోసం వివిధ అంశాలపై వారం వారం నిర్వహిస్తున్న 'అడగండి - చెపుతాం' చర్చా కార్యక్రమంలో శనివారం "మాటకు మౌనానికి మధ్యలో" శీర్షికతో మాట సంబంధిత సమస్యల నివారణపై అవగాహన సదస్సు జరుగుతుందని కార్యక్రమ నిర్వాహకులు సినీ దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు. బాల్యంలో కొందరు పిల్లలకు మాటలు సకాలంలో రాకపోవటం,.కొందరు నత్తితో మాట్లాడలేక మానసికంగా కుంగిపోవటం, వినికిడి సమస్య,బొంగురు గొంతు, కీచుగొంతుక వంటి సమస్యలు ఎదురవుతుంటాయని, చర్చా వేదికలో ఆయా సమస్యలపై ఆడియోలజిస్ట్, స్పీచ్ పేథాలజిస్ట్ రెబ్బా మోహన్ కుమార్, స్పీచ్ థెరపీ నిపుణులు యమునా కుమారి, మాట, వినికిడి పునరావాస కేంద్ర వ్యవస్థాపకులు కె.రమణలు ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారన్నారు. స్తానిక రత్న ఫార్చ్యూన్ కళ్యాణ మంటపంలో ఉదయం 10.30కు జరిగే చర్చా వేదికలో ప్రశ్నించేవారు, ముందుగా ప్రశ్నలను 9849414384 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించి ప్రవేశానికి అనుమతి పొందాలని దిలీప్ రాజా కోరారు.

పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి

ఉండవల్లిలో రాజధాని రైతు కూలీల పెన్షన్లను గురువారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఇస్తున్న పెన్షన్లు నెలల తరబడి ఆలస్యంగావస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ఆర్‌కె ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకెళ్ళినట్లు చెప్పారు. రెండునెలలుగా ఉన్న బకాయి పెన్షన్లను వారివారి బ్యాంకు అకౌంట్లో వేయడంతోపాటు ఈ నెల పెన్షన్‌ను స్వయంగా అందజేసినట్లు ఆర్‌కె తెలిపారు.

పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్

ప్రజాశక్తి-తాడేపల్లి :ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి అనుభవజ్ఞులైన ప్రభుత్వ ఉపాధ్యాయుల కూర్పు తో రూపొందించబడిన పదవతరగతి స్టడీ మెటీరియల్ విద్యాజ్యోతి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా పంపిణి చేయబడింది. గురువారం తాడేపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పదవతరగతి స్టడీ అవర్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ శ్రీలక్ష్మి, వైస్ చైర్మన్ రాజా 180 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్ అందజేశారు.

ముప్పాళ్ళ

చిలకలూరిపేట

క్రోసూరు

నరసరావుపేట

యడ్లపాడు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కోర్కెల దినోత్సవం సందర్భంగా ఆందోళనలు, వినతులు

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోర్కెల దినోత్సవం సందర్భంగా జిల్లాలో కార్మికులు నిరసన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని తక్షణమే భవన నిర్మాణ కార్మిక సంఘం బోర్డును పునరుద్ధరించాలని, మంజూరైన క్రైమ్‌లకు డబ్బులు చెల్లించాలని, వెల్ఫేర్ బోర్డులో నమోదు చేసిన కార్మి కులందరికీ గుర్తింపు కార్డులు, వైయస్సార్ భీమా, జగనన్న పెళ్లి కానుక,లబ్ధిదారులు కానీ భవన నిర్మాణ కార్మికుల సంక్షే మ బోర్డు ద్వారా ఇవ్వాలని, కార్మికులు పనిముట్లు కొనుగో లుకు, ఇళ్ల నిర్మాణానికి సబ్సిడీ లోన్లు ఇవ్వాలన్నారు. ఇం కా కార్మికులు అందర్నీ ఈఎస్ఐ పథకాన్ని వర్తింప చేయాల ని, భావన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ చెస్ పేరుతో వసూలైన నిధులన్నింటినీ ఏపీ బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డుకి జమ చేయాలన్నారు. పై న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని నిరసన కార్యక్రమాల్లో నాయకులు కోరారు. **నరసరావుపేట :** భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చాలని భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ అన్నారు. కోర్కెల దినోత్సవం సందర్భంగా భవన మరియు ఇతర భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. **సత్తెనపల్లి రూరల్ :** భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని భవన నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు అన్నారు. డిమాండ్ డే సందర్భంగా సత్తెనపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్మాణ కార్మికులు ఆందోళన చేపట్టారు. అనంతరం ఉప తహసిల్దార్ రాజేంద్ర ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు జి హనుమంతరావు,కె.సాంబశివరావు ,కె ఆంజనేయులు,టి దత్తాత్రేయులు,వై వి సుబ్బారావు, పెదాల శ్రీను , టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.**క్రోసూరు :** క్రోసూరు మండల తాసిల్దార్ ఆఫీస్ వద్ద భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల కొండలరావు, మండల నాయకులు కె మల్లిఖార్జునరావు మాట్లాడారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు తిమ్మిశెట్టి హనుమంతరావు, సిఐటియు మండల కమిటీ సభ్యులు చిలక యేసయ్య, వేపూరి సుబ్బారావు, చిల్కా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. **చిలకలూరిపేట :** కోర్కెల దినోత్సవం సందర్భంగా భవ న నిర్మాణ కార్మికుల కో రికలను నెరవేర్చాలని పల్నాడు భవన మరియు ఇతర కా ర్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో పట్టణంలో కళామం దిర్ సెంటర్‌లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్య దర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ న్యాయమైన భవన నిర్మాణ కార్మికుల డిమాండ్లను వెంటనే తీర్చాలన్నారు. అనంతరం మండల తహశీల్దార్‌కు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో భవనిర్మాణ సంఘ అధ్యక్షులు సాతులూరు బాబు, కాకాని రోశయ్య, ఎం విల్సన్, బి కోట నాయక్ తదితరులు పాల్గొన్నారు.**ముప్పాళ్ల :** మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు ఎర్రంశెట్టి సుబ్బారావు అధ్యక్షతన సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని ధర్నా నిర్వహించారు. ధర్నాలో అవ్వారు ప్రసాదరావు ప్రసంగించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు శావా శ్రీను, బత్తుల కొండలు, సిహెచ్ లక్ష్మీనారాయణ , కోట ఆంజనేయులు, జి హనుమంతరావు, రాజు, వేముల సత్యవతి పాల్గొన్నారు. **యడ్లపాడు :** కార్మికుల కోర్కెల దినోత్సవం సందర్భంగా యడ్లపాడు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగమల్లేశ్వరరావుకు సిఐటియు నాయకులు తోకల కోటేశ్వరరావు, కాట్రగడ్డ వెంకటరావులు ఉన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి నాదెండ్ల

కుటుంబ కలహాల నేపథ్యంలో కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్న యువకుడ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండలంలోని గణపవరంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎన్. లెనిన్ (45) వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్‌గా పని చేస్తున్నాడు. యువకుడు కుటుంబ కలహాల నేపథ్యంలో గణపవరంలోని బొడ్రాయి సెంటర్లో ఇంటి బయట నుంచి వచ్చి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. శరీరం పూర్తిగా కాలిపోవడంతో చిలకలూరిపేటలోని ఆసుపత్రిలో చేర్చుకోకపోవడంతో అతడిని గుంటూరు ఆసుపత్రికి తరలించారు. గురువారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ లెనిన్ మృతి చెందాడు. లెనిన్‌కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాదెండ్ల ఎస్ఐ ఆవుల భాస్కరరావు తెలిపారు.

కాలువలో పడి యువకుడు గల్లంతు

ప్రజాశక్తి-కొల్లిపర

కొల్లిపర మండలం వల్లభాపురం గ్రామం వద్ద రేపల్లె బ్యాంక్ కెనాల్‌లో పడి ఒక యువకుడు గల్లంతైన ఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వల్లభాపురం గ్రామానికి చెందిన పెండూరి తేజ (28). గురువారం ఉదయం కాలువ వంతెన దిగువన మొహం కడుక్కుంటూ ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతయ్యాడు. శుక్రవారం తేజకు లగ్నాలు పెట్టుకోవాల్సి ఉందని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తేజ తమ్ముడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై ఆర్. రవీంద్రారెడ్డి తెలిపారు

ఆటో బోల్తా .. ఒకరు మృతి

పలువురికి గాయాలు

ప్రజాశక్తి-నూజెండ్ల

ఆటో బొల్తాపడి ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని గురప్పనాయుడుపాలెం సమీపంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం బొల్లాపల్లి మండలం నాయుడుపాలేనికి చెందిన 25 కూలీలు సూబాబుల్ పంట కోయడానికి నూజండ్ల మండలం వెళ్ళి తిరుగు ప్రయాణమై వస్తున్నారు. గురప్పనాయుడుపాలేం సమిపంలో మలుపుల వద్ద ఆటో బోల్తా పడటంతో అందులో ప్రయాణిస్తున్న సూమారు పది మందికి గాయాలైయ్యాయి. బాధితులను 108 సిబ్బంది మూడు వాహనాల్లో వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితుల్లో ఒక యవకుడు మృతి చెందగా, గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మృతుడు పోతుల చలపతిరావు (27) కి ఒక పాప, బాబు ఉన్నారు.

రెండవసారి టెండరు ప్రకటన

పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం, గణపవరం గ్రామము నందు గల శ్రీ సోమేశ్వర మరియు వీరభద్రస్వామి వార్ల దేవస్థానంనకు చెందిన శ్రీ బుల్లెమ్మ సత్రంనకు సంబంధించి ఈ క్రింద తెలిపిన పనులకు గాను రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకుగాను టెండరు షెడ్యూల్స్‌ను ది.1-12-2022 నుండి 15-12-2022 సాయంత్రం 4-00 గం.లు వరకు శ్రీ స్వామివారి దేవాలయము నందు పొందవచ్చును. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు పైకము డి.డి.గాని నగదు గాని చెల్లించి రశీదును పొంది ఇందులో జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు ది. 16-12-2022 ఉదయం 12-00లు వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గం.లకు సీల్డు టెండర్లును కార్యనిర్వహనాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు శ్రీ స్వామి వారి దేవాలయము నందు పనిదినములలో సంప్రదించగలరు.

పనిపేరు	అంచనావిలువ	టెండరు ఖరీదు	టెండరు షెడ్యూలు ఖరీదు	పనిపూర్తిచేయు కాలము
1) సత్రం డెవలప్‌మెంట్ వర్క్స్	రూ.4,80,000/-	రూ.4800/-	రూ.1000/-	6 నెలలు
2) సత్రం ప్రహరీగోడ నిర్మాణము	రూ.5,00,000/-	రూ.5,000/-	రూ.1000/-	6 నెలలు

గణపవరము
తేది:1-12-2022

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

CHEBROLU HANUMAIAH INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES (CHIPS)

(Sponsored by Nagarjuna Education Society) (Approved by AICTE & PCI :: Affiliated to Acharya Nagarjuna University) Accredited by NAAC
Beside: R.V.R. & J.C. College of Engineering, Chowdavaram, GUNTUR-522 019

M.PHARMACY CATEGORY "B" ADMISSION NOTIFICATION

Applications are invited from eligible candidates for admission under "B" category seats (Management Quota) in the prescribed proforma for the academic year 2022-2023.

S.No.	Courses Offered	PGECET CODE	Category "A" seats (70%)	Category "B" seats (30%)
1.	M.Pharmacy (Pharmaceutics)	CIPS1	11	04
2.	M.Pharmacy (Pharmaceutical Analysis)	CIPS1	11	04

Application forms can be downloaded from the college website www.chips.ac.in or can be had from the college office between 10:30 a.m to 4:30 p.m from 03-12-2022 to 06-12-2022. GPAT/PGECET – 2022 Qualified / Not Qualified B.Pharmacy passed Candidates with aggregate of 50% marks or more can apply. Filled–in applications in the prescribed form along with copies of relevant certificates and application fee of Rs. 1,000/- (Non- Refundable) paid in cash or D.D should be submitted to the College Office either in Person or by Registered Post between 03-12-2022 to 06-12-2022, will only be considered. Merit list will be displayed in the College website on 06-12-2022 as per the Govt. rules.

Dr.R. SRINIVAS PRESIDENT | **Sri R. GOPALAKRISHNA** TREASURER | **Dr.C.N.SRINIVAS** SECRETARY & CORRESPONDENT

కోర్టు వేలం ప్రకటన
ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,తెనాలి
ఇ.పి.నెం. 71/2020 ఇన్ ఓ.యస్.నెం. 49/2018

బిట్వీన్:
వెలువోలు శ్రీమన్నారాయణ ...డి.హెచ్.ఆర్
ఎదిరి
మల్లవరపు రాధాకృష్ణ ...జె.డి.ఆర్

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తికి కోర్టు వారు ది.30-12-2022న బహిరంగ వేలం జరిపెదరు. కావున ఆసక్తిగల వారు ది.30-12-2022 ఉదయం 10-30ని॥లకు పైన పేర్కొన్న న్యాయస్థానం లో హాజరు కాబడి ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తి బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా తెలియ జేయటమైనది.

షెడ్యూలు

గుంటూరు డి, అమర్తలూరు సబ్.డి. పెదపూడి గ్రామ పంచాయితీ ఏరియా, పెదపూడి గ్రామ డి.నెం.54/4 లో య.0.50సెంట్లు మింజుమలై స్థిరాస్తికి హద్దులు.
తూర్పు:చదలవాడ వెంకటేశ్వర్లు గారి ఆస్తి హద్దు
దక్షిణం:అత్తోట వెంకటేశ్వర రావు మరియు కైతేపల్లి సుబ్బారావు గారి ఆస్తి హద్దు, పడమర: ఉప్పానేని కోటేశ్వర రావు గారి ఆస్తి హద్దు, ఉత్తరం: మల్లవరపు రామయ్య మరియు మల్లవరపు వెంకట రాజు గార్ల ఆస్తి హద్దు
ఈ నాలుగు హద్దుల మధ్యగల చ.గ.435.00లు
అమీన వారి వాల్యూ--13,00,00.00/-
డి.హెచ్.ఆర్ వాల్యూ 12,00,00.00/-
జెడిఆర్ వాల్యూ దాఖలు చేయలేదు.
ఈసీ తాలూకు లో అన్యక్రాంతము లేదు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వేలం తేది.30-12-2022

నన్నపనేని మాధవరావు,
డి.హెచ్.ఆర్ తరుపు న్యాయవాది.
తెనాలి, గుంటూరు జిల్లా.

COURT NOTICE
IN THE COURT OF THE ADDL.SENIOR CIVIL JUDGE, TENALI
O.S. 274/2007

Between :
Adapa Sambireddy ... Plaintiff
and
Adapa Setaravamma & Others ...Defendants

To,
D9 : Adapa Naga Mahalakshmi W/o Late Vema Reddy, R/o Tsunduru (V) & Mandal.
D10 : Adapa Vasudeva Reddy S/o Late Vema Reddy, R/o Tsunduru (V) & Mandal
D11 : Datla Lalitha W/o Kishore Reddy, R/o Valiveru (V) Tsunduru Mandal.
D12 : Kovi Hemalatha W/o Srinivasa Reddy, R/o Modukuru (V), Tsunduru Mandal.

పై నెంబరు దావాలో మీకు శ్రీయుత కోర్టువారి ద్వారా అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కావలయునని కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారామీ నోటీసుకై ది. 9-12-2022వ తేదీకి వాయిదా వున్నది. సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు మీరుగాని, మీ ప్లీడరుగాంరి ద్వారాహాజరై మీ ఆక్షేపణలున్న పై కోర్టులో కోర్టువారికి తెలుపుకొన వలసినది. లేనియెడల దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
తెనాలి.
వాయిదా : 9-12-2022

Shaik Firoz Basha
Peta Prathyusha
వాది తరపు అడ్వకేట్స్.
O/o Peta Pitchaiah, Tenali.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా కొల్లిపర మండలం కొల్లిపర గ్రామానికి చెందిన భీమవరపు లక్ష్మీ తులసి వైఫ్ ఆఫ్ శివరామిరెడ్డి కు చుండూరు మండలం చిన్న పరిమి గ్రామానికి చెందిన కుర్ర బసమ్మ వైఫ్ ఆఫ్ రామకోటిరెడ్డి మనమురాలైన లక్ష్మీ తులసికి 22-2-2014 తారీకున చిన్న పరిమి గ్రామపంచాయతీ ఏరియాలోని సర్వే నెంబర్ 3/1 3/2 లో ఎకరం పొలం వీలునామా రాసి ఇచ్చినది సదరు వీలునామా తాలూకా ఒరిజినల్ దస్తావేజులు పైన ఉదాహరించిన ఎకరం తాలుకు లింకు డాక్యుమెంట్లు ఒరిజినల్ దస్తావేజులు పోయినవి జిరాక్స్ షాపుకు జిరాక్స్ కు వెళ్లి సమయంలో పోయినవి ఎవరికైనా దొరికిన దయచేసి కింద అడ్రస్ కు ఇవ్వగలరు.

భీమవరపు లక్ష్మీ తులసి
భర్త శివరామిరెడ్డి
ఇంటి నెంబరు..15-91, కొల్లిపర.
సెల్ నెంబర్..9848547547

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు అయిన పల్నాడుజిల్లా, ముప్పాళ్ళ మండలం, దమ్మాలపాడు గ్రామ కాపురస్తులు జొన్నల శివలక్ష్మి, భర్త శ్రీనివాసరెడ్డి నుండి సమాచారం పొంది యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా....

నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ఆళ్ళ మల్లేశ్వరావు తండ్రి హనుమయ్య మరియు ఆళ్ళ సత్యావతి అను ఇరువురి వలన ది.15-07-2014వ తేదీన విక్రయం పొందినారనిన్నీ, సదరు విక్రయం సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో దస్తావేజు నెం. 3312/2014గా రిజిష్టర్ జరిగియున్నదనిన్నీ, రిజిస్ట్రర్ జరిగిన రోజునే సదరు పై తెలిపిన ఆళ్ళ మల్లేశ్వరరావు మరియు వగైరాలు అదేరోజున స్వాధీన పరిచినానిన్నీ, అప్పటి నుండి ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తి నా క్లయింట్స్ స్వాధీన, ఆధీనంలో వుండియున్నదనిన్నీ, అనంతరం నా క్లయింట్స్ యొక్క కుటుంబ అవసరాల కోసం ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తిని అమ్ముకోవాలని పై తెలిపిన దస్తావేజులు తీసుకొని నా క్లయింటు అయిన జొన్నల శివలక్ష్మి భర్త : శ్రీనివాసరెడ్డి ది. 24-11-2022వ తేదీన దమ్మాలపాడు నుండి సత్తెనపల్లి రాగా జిరాక్స్ తీసుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వివరాలు కొనుక్కొని తిరిగి వెళు తుండగా పై తెలిపిన దస్తావేజు నెంబర్ 3312/2014 పోయినవనిన్నీ, పోయిన దస్తావేజు గురించి ఎంత వెదికిననూ కనపడలేదనిన్నీ, అనంతరం నా క్లయింటు అయిన జొన్నల శివలక్ష్మి, భర్త శ్రీనివాసరెడ్డి ముప్పాళ్ళ పోలీసు వారికి ఫిర్యాదు కూడా చేసియున్నారనిన్నీ, సదరు పై తెలిపిన దస్తావేజులను అడ్డుపెట్టుకొని ఎవరైనా ఏమైనా అక్రమ లావాదేవీలు జరిపిన యెడల అటువంటి అక్రమ లావాదేవీలు నా క్లయింటును బైండు చేయజాలవనిన్నీ ఇందుమూలముగా తెలియపరచటమైనది.

సత్తెనపల్లి. **నల్లిబోయిన ఆంజనేయులు**
తేది : 30-11-2022 **న్యాయవాది, సత్తెనపల్లి.**

షెడ్యూల్ ఆస్తి

పల్నాడు జిల్లా, నరసరావుపేట రి.డి. - సత్తెనపల్లి సబ్.డి. ఇలాకా - సత్తెనపల్లి మండలం - సత్తెనపల్లి మున్సిపల్ ఏరియాలోని - సత్తెనపల్లి గ్రామ డి.నెం. 267-2ఆ రులో య.5-18 సెంట్ల మింజుమలె విక్రయించిన క్రయాస్థికి హద్దులు :
తూర్పు : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు హద్దు అ 21-6లు,
దక్షిణం : ఫ్లాట్ నెం. 98 రు హద్దు అ. 50 లు,
పడమర : ఫ్లాట్ నెం. 92 రు హద్దు అ 15లు,
ఉత్తం : ఇతరుల స్థలం హద్దు అ. 51 లు,
ఈ నాలుగు హద్దుల మధ్య చ॥గ॥ 102.4 లున్నా లేక 86.06 చ.మీ.లు గల ఖాళీ స్థలము

నల్లిబోయిన ఆంజనేయులు
న్యాయవాది, సత్తెనపల్లి.

వ్యకాస రాష్ట్ర మహాసభ జయప్రదం చేయండి

పలు గ్రామాల్లో సంఘం జెండాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి

ఈ నెల 7, 8, 9 తేదీలలో జంగారెడ్డిగూడెంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ అమరావతి మండల పరిధిలో మునగోడు, ఎండ్రాయి గ్రామాల్లో గురువారం వ్యకాస జెం డాలను ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ మోహిదీన్ వలి, నండూరి వెంకటేశ్వరరాజు మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీల, వ్యవసాయ కార్మి కుల సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాడుతోందని అన్నారు. ఈ మహాసభలో జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. మహాసభలు జయప్రదం కోసం పతాకావిష్కరణలు జరిగాయని అన్నారు. కార్యక్రమంలో కూలీలు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు హామీ అమలు చేయాలి

యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-ఈపూరు

బి.భాస్కరరావు షేక్ యాకూబ్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యుటిఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి నాగ రాజు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులోని ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎన్నికను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పల్నాడు జిల్లా యుటిఎఫ్ నాయకులు జె వాగ్యానాయక్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి నాడు తన పాదయాత్రలో ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీని అమలు చేయాలని, ఉద్యోగులకు రావాల్సిన బకాయి లను వెంటనే చెల్లించాలని, బోధనకు ఆటంకం కలిగించే యాప్ లను రద్దు చేయాలని, సమస్యలపై పోరాడే ఉపాధ్యాయుల అక్ర మ అరెస్టులు, నిర్బంధాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలలో గౌరవాధ్యక్షులుగా ఎ.పూర్ణచంద్రరావు, అధ్యక్షులుగా బక్కా భాస్కర రావు, సహాధ్యక్షులుగా పిపావని, బి.గోవిందునాయక్, ప్రధాన కార్యదర్శిగా షేక్ యాకూబ్, ఆర్థిక కార్యదర్శిగా ఎం వెంకట్రావు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి.నాగరాజు వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్లు ఎన్.లింగారావు,బి.రాఘవరెడ్డి,పి.జ్యోతిష్ కుమార్, దేవతి సుబ్రహ్మణ్యప్రసాద్,ఎ.నారాయణ, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు

ఎంపికైన విద్యార్థికి సన్మానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు గుంటూరు ఉమ్మడి జిల్లాల తరపున పసుమర్రులోని శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి షేక్ ఖాజావలి అండర్-17లో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు షేక్ మొహమ్మద్ యాసిన్ గురువారం తెలిపారు. డిసెంబర్ 30న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వినుకొండ మండలం చీకటిగలపాలెంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో బాలుర విభాగంలో ఖాజావలి అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పఠాన్ ఖాదర్ మస్తాన్‌ని, షేక్ ఖాజావలిని పాఠశాల తల్లిదండ్రుల కమిటి చైర్మన్ ఎర్రం వెంకట సుబ్బయ్య, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు గద్దె హరిబాబు సత్కరించారు. కౌన్సిలర్లు జె.సుబ్బారావు,షేక్ మస్తాన్‌వలి, మండల విద్యాశాఖాధికారి కె.లక్ష్మి అభినందించారు.

వినుకొండ-నూజెండ్ల రహదారి

గుంతలమయం..

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ నుండి నూజెండ్లకు వెళ్లే రహదారిలో ప్రయాణం నరకయాతనను తలపిస్తోంది. స్థానిక చెక్‌పోస్ట్ వద్ద నుండి నూజెండ్ల వెళ్లే మార్గంలో రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంలో ఉండటంతో వాహన రాకపోకలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుకగా అంబేద్కర్ కాలనీ నుండి ఏనుగుపాలెం రోడ్డు నుంచి పట్టణంలోకి చేరుకుంటున్నాయి. ఈ మార్గంలో వినుకొండ నుండి నూజెండ్ల మండలంలోని గ్రామాలతోపాటు, ప్రకాశం జిల్లా ఉలగల్లు, దర్శి, కురిచేడు వైపు సుమారు 60 గ్రామాలకు పైగా ప్రజల నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఆర్టీసీ బస్సులు, మిని వాహనాలు, ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు, లారీలు పార్సిల్ వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తుంటాయి. నిత్యం రద్దీగా ఉండే నూజెండ్ల రోడ్డుకు తాత్కాలికంగా మట్టి పోసి పని అయిందనిపించారు అధికారులు. ఈ రహదారి నుండి భారీ లోడు వాహనాలు, లారీలు రాక పోకల కారణంగా రోడ్డు మొత్తం గోతుల మయమైంది. ఈ మార్గంలో ప్రయాణించడమంటే ప్రమా దం తప్పదన్నట్లుగా ఉంది పరిస్థితి. అత్యవసర సమ యంలో 108 వాహనాలు వెళ్లాలంటే వినుకొండ పట్టణం నుండి డిగ్రీ కాలేజ్ నూజెండ్ల రోడ్డుకు చేరే సరికి 30 నిమిషాలకు పైగా సమయం పడుతోంది. రహదారి భారీ గోతులతో ఉండటంతో వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ట్రాక్టర్లు, ఆటోలు, మోటార్ సైకిళ్ళు గుంతల్లో పడుతుండటం, అదుపుతప్పి బోల్తా కొట్టడంతో ప్రయాణికులు గాయాల పాలవుతున్న సంఘటనలు కోకొల్లలు. సోమ వారం నూజెండ్ల నుండి వినుకొండ వైపు వస్తున్న చెక్క మొద్దుల ట్రాక్టర్ గోతిలో పడి బోల్తా కొట్టింది. దీంతో వాహన రాకపోకలు గంటకు పైగా నిలిచిపోయాయి.

రహదారిలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన సంబంధిత అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారుల్లో గోతులు ఏర్పడితే మరమ్మతులు చేయాల్సిన అధికారులు, స్పందించాల్సిన పాలకులు నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజల అవసరాలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం రద్దీగా తిరిగే నూజెండ్ల రహదారికి వెంటనే మరమ్మతులు చేసి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పసుమర్తి- వింజనంపాడు

రహదారి అధ్వానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణ పరిధిలోని పసుమర్తి నుంచి వింజనంపాడు వెళ్లే రహదారి అధ్వానస్థితిలో ఉంది. వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయి గుంతలమయంగా ఉండటంతో వాహన దారుల కష్టాలు అన్నీఇన్నీ కావు. ఈ రహదారి పక్కనే చెరువులు, కుంటలు ఉండటంతో ప్రయా ణికులు భయాందోళనలకు గురువుతున్నారు. ఈ మార్గం ద్వారా పోలూరు, పూనూరు, యద్దనపూడి తదితర గ్రామాల నుంచి చిలకలూరిపేటకు రావాలంటే ఐదు కిలో మీటర్లు దూరం తగ్గుతుంది. మరోమార్గం అనంతరం గ్రామం మీదుగా పై గ్రామాలకు వెళ్లాలంటే దూరం పెరుగుతుంది. ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు వ్యాపా రాలు నిత్యం చిలకలూరిపేట వస్తుంటారు. పసుమర్తి నుంచి వింజనం పాడు మార్గం మధ వున్న 4 కిలోమీటర్లు దాదాపు గుంతల మయమై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనాల టైర్లు పంక్చర్లు,రాళ్ల కారణంగా టైర్లు కోసుకుపోవడం, వాహనాల భాగాలు దెబ్బతినడంవంటివి జరుగుతున్నాయని వాహన దారులు చెబుతున్నారు. రోడ్డు సరిగా లేక పోవడంతో నాలుగు కిలోమీటర్ల దూరంలోని వింజనంపాడు వెళ్లాంటే అర్థ గంట సమయం పడుతోందని ప్రజలు అంటున్నారు. ఈ రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మరో కుట్రకు సన్నద్ధమవుతోంది

టిడిపిపై మంత్రి అంబటి ఆరోపణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

తెలుగుదేశంపార్టీ రాష్ట్రంలో మరో కుట్రకు సన్నద్ధమవుతోందని, పోలవరం సందర్శన పేరుతో భారీగా జనాన్ని కదిలించి రాష్ట్రంలో అశాంతిని రగిలించాలని చూస్తోందని ప్రజల ప్రశాంతతకు భంగం కలిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని మంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ఇటీవల ప్రతిపక్ష నేత చంద్రబాబు ఏలూరులో నిర్వహించినా ఒక సభలో పోలవరం నిర్మాణానికి సంబంధించి తనపై అవాకులు చెవాకులు మాట్లాడిన విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. పోలవరానికి ఏడు కిలోమీటర్ల దూరంలో వున్న ఏటిగట్టు ప్రాంతంలో సభను నిర్వహించాలని టిడిపి చూస్తోం దన్నారు. ఈ ప్రాజెక్టు వద్ద ఎవరూ ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని చెప్పారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు తాను మూడు ప్రశ్నలు వేస్తానని, దానికి, ఆయన జవాబు చెప్పి సభను నిర్వ హించుకోవాలన్నారు. ఒకటి విభజన చట్టం ప్రకారం ఈ ప్రాజెక్టును పూర్తిగా కేంద్రమే నిర్వహించాల్సి వుండగా నాడు అధికారంలో వున్న టిడిపి తామే నిర్మిస్తామని ఎందుకు ఒప్పుకుంది? రెండు... 2018 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరంది స్తామని చెప్పి ఎందుకు అందించలేదు? మూడు.. కాపర్ డామ్ నిర్మాణం చేపట్టకుండా డయాఫ్రమ్ వాల్ ను ఎందుకు నిర్మించారు?అని ప్రశ్నించారు. సభల పేరిట అక్కడ శాంతి భద్ర తలకు భంగం కల్గిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

విలేకరులతో మాట్లాడుతూ మంత్రి అంబటి రాంబాబు

సొంతిల్లే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోంది

ప్రజాశక్తి-అచ్చంపేట

ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలన్న ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ అవకాశాన్ని ప్రతి లబ్ధి దారుడు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ అన్నారు. అచ్చంపేట మండలం పెదపాలెంలో రెండో విడత మంజూరైన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మా ణాలకు కలెక్టర్, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు పూర్తి స్థాయిలో ఇంటి నిర్మాణాలు చేపట్టి సొంతింటి కల తీర్చుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు విద్యుత్ శాఖ, హౌసింగ్ డిపార్ట్ మెంట్, ఇరిగేషన్, ప్లానింగ్ అధికారులు అందరూ అందుబాటులో ఉంటారని తెలిపారు. చిన్న చిన్న కష్టాలు ఎదురైనా సొంతింట్లో గృహప్రవేశం చేసినప్పుడు వచ్చే ఆనందం దేనికీ సాటిరాదన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టుకోవాలని, అవసరమైతే మహిళా గ్రూపుల ద్వారా లోన్ సౌకర్యం కూడా కల్పిస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న జగన్ వెంట ఉండి మరిన్ని పథకాలు కొనసాగించేందుకు ఆయనకు సహకార మందించాలన్నారు. పెదపాలెంలో ఇప్పటికే 280 ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, రెండో విడతలో 102 ఇళ్లు రావడం జరిగిందని చెప్పారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఇప్పటివరకు 12 వేలకు పైగా స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో పార్టీ లకు, కులాలకు అతీతంగా, అర్హులందరికీ సొంతిల్లు ఉండాలనే ధ్యేయంతో పని చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన స్థలాల్లో ఇప్పటి వరకు కనీసం రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు కూడా లేవన్నారు. సొంతిల్లు రూపంలో పది లక్షల విలువైన ఆస్తి ఇస్తున్నా మన్నారు. వచ్చిన మంచి అవకాశాన్ని వినియోగించు కోవాలని అందరూ సొంతిళ్లు నిర్మించుకోవాలని కోరారు. ఆయన వెంట జడ్పీటీసీ తున్న విజయప్రతాపరెడ్డి ఎంపీ డీవో శ్రీదేవి, నెల్లూరు చంద్రబాబు, చిలకా చంద్రయ్య పాల్గొన్నారు

పెదపాలెంలో రెండో విడత జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్ శివశంకర్

ఓటర్ల దరఖాస్తులను మూడ్రోజుల్లో పరిష్కరించాలి : కమిషనర్

ప్రజాశక్తి - గుంటూరు : స్పెషల్ సమ్మరి రివిజన్-2023లో భాగంగా అందిన దరఖాస్తులను 3 రోజుల్లో పరిష్కరించాలని నగర కమిషనర్, ఎలక్ట్రోరల్ రిజిస్టర్ ఆఫీసర్ (ఈ.ఆర్.ఓ.) కీర్తి చేకూరి ఎలక్షన్ సూపర్ వైజర్లకు స్పష్టం చేశారు. గురువారం కమిషనరు తమ చాంబర్‌లో దరఖాస్తుల పరిష్కారం, స్వీప్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ బి.ఎల్.ఓ.ల వారీగా ఇటీవల జరిగిన స్పెషల్ క్యాంపెయిన్ డేలో అందిన నూతన ఓటు, మార్పులు, చేర్పుల దరఖాస్తులు పెండింగ్ ఉండటం గమనించి సదరు సూపర్వైజర్ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న 3 రోజుల్లో పరిష్కారం చేసి నివేదిక ఇవ్వాలని లేకుంటే వారి పై చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్‌ని ఆదేశించారు. ఓట్ల తొలగింపు పై ప్రత్యేక దృష్టి సారించాలని, సూపర్వైజర్ అధికారులు ప్రత్యక్ష్యంగా పరిశీలించే తొలగింపు చేపట్టాలన్నారు. వారి పరిధిలోని విద్యా సంస్థల్లో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)లో భాగంగా నూతన ఓటర్ల కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టి, అర్హులను ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పశ్చిమ ఈ.ఆర్.ఓ., జిఎంసి అదనపు కమిషనర్ పి.రోజ, ఏ.ఈ.ఆర్.ఓ.లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, మూర్తి, కోటయ్య, ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ పద్మ, అధికారులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు సమగ్ర ప్రణాళికలు

ఎంపిడిఒ శోభారాణి

మాట్లాడుతున్న ఎంపిడిఒ శోభారాణి

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామాల్లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించటానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించటంలో పంచాయతీల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని గుంటూరు ఎంపిడిఒ జె.శోభారాణి అన్నారు. గురువారం స్థానిక మండల కార్యాలయ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికల (జిపిడిపి) తయారీపై మండలంలోని చిన్నపలకలూరు, దాసుపాలెం, మల్లవరం, తోకలవారిపాలెం, గొర్లవారిపాలెం పంచాయతీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ అధ్యక్షతన జరిగిన శిక్షణలో ఆమె పలు సూచనలు చేశారు. జనవరిలోగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ఇఒపిఆర్‌డి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో వంద శాతం శానిటేషన్ పనులు చేపట్టటం ద్వారా స్వచ్ఛ గ్రామాల రూపకల్పనకు కృషి చేయాలని సూచించారు. సుస్థిరాభివృద్ధి సాధనలో 9 థీమ్‌ల గురించి పంచాయితీ సెక్రెటరీ రాయల్ వివరించారు. మూడురోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజు వ్యవసాయ శాఖ ఎఒ సుబ్రహ్మణ్యం, పలకలూరు మెడికల్ ఆఫీసర్ ఝూన్సీభాయి, ఎపిఎం కృష్ణప్రియ సంబంధిత అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సుల నియామకం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : ప్రభుత్వ ఆసుపత్రి ట్రామా కేర్ సెంటర్‌లో పని చేసేందుకు అయిదుగురు స్టాఫ్ నర్సులకు గురువారం జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి నియామాక పత్రాలను అందచేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒప్పంద విధానంలో ఆరుగురు స్టాఫ్ నర్సుల నియామకం కోసం నోటిఫికేషన్ జారీ చేసామని ఆమె తెలిపారు. ఆరుగురి పోస్టులకు గాను అయిదుగురికి నియామక పత్రాలను అందచేసామని ఆమె వివరించారు. ఇందులో ప్రతిభ ఆధారంగా అయిదుగురిని ఎంపిక చేశామన్నారు. మరొకరికి సమాచారం అందించామని ఆమె చెప్పారు.

హెచ్ఐవి నిర్మూలన అందరి బాధ్యత

ఎయిడ్స్ డే ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్, జెసి

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, జెసి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం నిర్వహించిన ర్యాలీని కలక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ కలక్టరేట్ నుండి మెడికల్ కళాశాల మీదుగా ఏసీ కాలేజి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి నివారణ మనందరి ధ్యేయం కావాలన్నారు. హెచ్ఐవి సోకిన వారిని ఎటువంటి వివక్షత లేకుండా సామూహికంగా కలుపుకొని పోవడం అనేది ప్రధాన అంశంగా పెట్టుకొని అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద కార్యకర్తలు సంయుక్తంగాకృషి చేసి లక్ష్యాన్ని చేరుకునే దిశగా సాగిపోవాలన్నారు. జెసి రాజకుమారి మాట్లాడుతూ హెచ్ఐవితో ఉన్న వారిని అన్ని రంగాల్లో సమానత్వంతో చూడడం అనే నినాదం, క్రొత్తగా ఏ ఒక్కరినీ హెచ్ఐవి బారినపడకుండా చేయడం లక్ష్యంగా ఈ సంవత్సరం ప్రపంచ ఎయిడ్స్ డే జరుపుకుంటున్నామన్నారు. అనంతరం ఎ.సి. కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో జిల్లా న్యాయ సేవధికార సంస్థ సెక్రటరి కె.రత్నకుమార్ మాట్లాడుతూ మాట్లాడారు.కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ డాక్టర్ సుమయాఖాన్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ సిహెచ్ రత్నమన్మోహన్, షిప్ నెట్వర్క్ ప్రెసిడెంట్ రమాదేవి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఎయిడ్స్ నివారణ, అవగాహనపై రూపొందించిన ప్రచార పోస్టర్ ఆవిష్కరించారు. ఎయిడ్స్ సోకిన చిన్నారులకు పౌష్టికాహారం అందించారు. సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు.

తెలుగుతల్లి విగ్రహం వద్ద నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : ప్రభుత్వ కార్యక్రమాలలో మా తెలుగుతల్లికి మల్లెపూదండ పాటను తొలగించడం దారుణమని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న పార్కులో గల తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం 'ఇదేం ఖర్మ' కార్యక్రమానికి తెలుగు యువత మద్దతుగా పోస్టర్లు స్టిక్కర్లు ఆవిష్కరణ చేసి వాహనాలకు గోడలకు అతికించారు. అనంతరం 9261292612 నంబరుకు మిస్ కాల్ ఇచ్చి " ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు అన్నాబత్తిని జయలక్ష్మి, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగులమీరా బాబు పాల్గొన్నారు.

గోరంట్ల రిజర్వాయర్ పనులు వేగవంతం : కమిషనర్

పైప్‌లైన్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

విలీన గ్రామాలు, టిడ్కో గృహ సముదాయాలకు తాగునీరు అందించే లక్ష్యంతో గోరంట్ల కొండమీద రిజర్వాయర్, హెడ్ వాటర్ వర్క్స్ నుండి జరుగుతున్న పైప్ లైన్ పనులు వేగవంతం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనరు రిజర్వాయర్ పైప్ లైన్ పనులను గోరంట్ల, ఇన్నర్ రింగ్ రోడ్, గడ్డిపాడు రైల్వే లైన్ క్రాసింగ్ తదితర ప్రాంతాల్లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొన్ని లక్షల మంది తాగునీటి అవసరాలు తీర్చే ప్రాజెక్ట్ పనుల జాప్యంపై కాంట్రాక్టర్‌పై అసహనం వ్యక్తం చేసి, తక్షణం అదనపు కార్మికులను తెప్పించుకొని పనులు వేగవంతం చేయాలన్నారు. రెండు నెలల్లో కొండపై రిజర్వాయర్ నిర్మాణం పూర్తి అయ్యేలా ప్రణాళిక ప్రకారం పనులు జరగాలన్నారు. టిడ్కో గృహ సముదాయాలకు తాగునీరు అందించే పైప్ లైన్ పనులు దాదాపు పూర్తి అయ్యాయన్నారు. అమరావతి రోడ్ క్రాసింగ్, మరో 3 ఇంటర్ కనెక్షన్లు రెండు రోజుల్లో పూర్తి చేసి వచ్చే మంగళవారం పైప్ లైన్ లో నీటి సరఫరా ట్రయిల్ రన్ చేయాలని స్పష్టం చేశారు. కొండ మీదకు వెళ్లే పైప్ లైన్లను కూడా పూర్తి చేయాలన్నారు. ఏ.ఈ. పనుల పర్యవేక్షణపై దృష్టి సారించాలని ఆదేశించారు. పర్యటనలో ఎస్.ఈ. భాస్కర్, ఈఈ శాంతిరాజు, డి.ఈ.ఈ. హనీఫ్, ఏ.ఈ. రాము, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ సేవల పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లో 108 అంబులెన్స్ వాహనాలను గురువారం స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ గురు ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్సులో పరికరాలు పని తీరును క్షుణ్ణం గా పరిశీలించారు. రోగిని అంబులెన్సులో తీసుకుని ఆసుపత్రికి వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటిస్తున్నారా లేదా అని రోగుల సహాయకులను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో అంబులెన్సు లు ఆసుపత్రి కి వస్తున్నాయా లేదా అని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ గురు ప్రసాద్ మాట్లాడుతూ రోగుల సహాయకుల నుంచి డబ్బులు వసూలు చేసిన, సమయానికి ఆసుపత్రికి అంబులెన్స్ రాకపోయినా అవకతవకలు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చే అంబులెన్స్ సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

ఎర్రజెండా కోసం పరితపించిన విజయలక్ష్మి

అశ్రునయనాల మధ్య ముగిసిన అంత్యక్రియలు

ఘన నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, నాయకులు

వార్త మెయిన్‌లో

విజయలక్ష్మి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, జయరాం, నాయకులు ఎస్.వెంకట్రావు, విజయలక్ష్మి భర్త జగన్ తదితరులు

సంతాప సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సంతాప సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు

ప్రజాశక్తి సిజిఎం వై.అచ్యుతరావు నివాళి

ప్రజాశక్తి ఎడిటర్ బి తులసిదాసు నివాళి

విజయలక్ష్మి (ఫైల్ ఫొటో)

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, రాష్ట్ర కమిటీ సభ్యులు స్వరూపరాణి, నాయకులు గిరిజ తదితరుల నివాళి

ఎయిడ్స్ రహిత జిల్లాగా చూడాలి

- కలెక్టర్ శివశంకర్ లోతేటి
- అందరినీ సమానంగా చూడాలి
- ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడును ఎయిడ్స్ రహిత జిల్లాగా చూడాలని, సమాజంలో అందరినీ సమానంగా చూడాలన్న లక్ష్యంతో ఈ ఏడాదికి ముగింపు పలకాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా స్థానిక పి.ఎన్.సి అండ్ కే. ఆర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాల నుంచి ఏ.పి. ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో పల్నాడు జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ ఈ ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు, ఎన్.జి.ఓలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. కళాశాల నుంచి జిల్లా కలెక్టరేట్ దగ్గర ఉన్న వై.ఎస్.ఆర్. ప్రభుత్వ వైద్యశాల వరకు ర్యాలీ కొనసాగింది. అక్కడ నుంచి తిరిగి కళాశాలకు ర్యాలీ చేరుకున్న తరువాత ఆడిటోరియంలో ఎయిడ్స్ రహిత సమాజం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారిణి డాక్టర్ పద్మావతి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత ఎయిడ్స్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణకు పని చేస్తూనే, వ్యాధికి గురైన వారిని సమాజంలో అందరితో పాటు సమానంగా చూడాలని పిలుపు నిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టరు శోభారాణి మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్ రహిత సమాజం కోసం స్కూల్స్, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపాధ్యాయులకు తగిన శిక్షణ ఇవ్వాలని అన్నారు. జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఇన్‌ఛార్జి డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ జిల్లాలో సుమారుగా 9 వేల మందికి ఎయిడ్స్ కంట్రోల్ మందులను అందిస్తున్నామన్నారు. మిగతా వారిలో ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందకుండా అవసరమైన టెస్టింగ్ కేంద్రాలు,అవగాహన కల్పించి మెరుగైన సమాజం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్ట్ మేనేజర్ ఎల్. మధు సూదన్ రావు మాట్లాడుతూ రెడ్ రిబ్బన్ క్లబ్స్ ద్వారా రక్త దాతలుగా విద్యార్థులను తయారు చేయడానికి చర్యలు తీసు కుంటున్నామన్నారు. అనంతరం జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు కృషి చేస్తున్న పలువురు అధికారులు, సిబ్బంది, ఆయా శాఖల అధికారులు, ఎన్.జి.ఓ సంస్థల ప్రతి నిధులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఎన్.జి.ఓ ప్రతినిధి పి.డి.ఆనంద్ బెంజిమెన్, క్యాంప్ పి.డి. లాజరస్, రీడ్స్ ఎన్.జి.ఓ ప్రతినిధి డాక్టర్ ఫజల్ బెగ్, అడిషనల్ డి.ఎం.హె.ఓ, జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఇన్‌ఛార్జి అధికారిణి డాక్టర్ పద్మావతి, కళాశాల ప్రిన్సిపాల్ గుప్తా, నోడల్ ఆఫీసర్ డాక్టర్ దయానిధి, డి.ఏ.ఓ డాక్టర్ గీతాంజలి, డిప్యూటి డి.ఎం.హె.చ్.ఓ నాగపద్మజ, పి.ఎస్.ఓ శ్రావణ్ కుమార్, పలువురు జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు. **గురజాల:** గురజాల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆఫ్ యాక్టివిటీస్‌లో భాగంగా గురజాల ప్రభుత్వ వైద్యశాలలో ఎయిడ్స్ డే సందర్భంగా ప్రభుత్వ వైద్యులతో కలిసి న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకట శేషాద్రి పాల్గొన్నారు. **నాదెండ్ల:** మండలంలోని నాదెండ్ల, గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహనతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు. **అమరావతి:** సిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ చందూలాల్ పాల్గొని ఎయిడ్స్ గురించి వివరించారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని, ప్రతి ఒక్కటి గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. హెచ్ఐవి ఉన్న వారు మందులు వాడటం ద్వారా ఆయుష్ష పెంచుకోవాలన్నారు. **విజయపురిసౌత్:** ఆంధ్రప్రదేశ్ జూనియర్ కళాశాల జాతీయ సేవా విభా గము, వృక్ష, జంతు శాస్త్రముల విభాగాల పిలుపు మేరకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ప్రిన్సిపాల్ చందు ఆంజనేయులు మాట్లాడారు. స్టిక్ ఫర్ వన్, ఎయిడ్స్ టు నన్' అనే నినాదాలతో కూడిన ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. 'లేటు మ్యారేజి వద్దు ఎయిడ్స్ క్యారేజీ రద్దు', 'జీవిత భాగస్వామి నమ్ముకో..సెక్స్ వర్కర్లను వదులుకో' అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.పోగ్రామ్ డైరెక్టర్ ఎన్ఎస్ఎస్ రాజశేఖర్ వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

అంగన్వాడి కేంద్రాల్లో పిడి తనిఖీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

అంగన్వాడి కేంద్రాలను పల్నాడు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణ గురువారం తనిఖీ చేశారు. మండలంలోని కన్నెగండ్ల ,లగడపాడు, పాటిబండ్ల, పోడపాడు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల పనితీరును పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. మెనూ అన్ని అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు అందజేశారు. ఆమె వెంట ఈవో ఆది లక్ష్మి ఐసిడిఎస్ సిడిపిఓ స్వర్ణకుమారి,సూపర్‌వైజర్ మున్ని పాల్గొన్నారు.

ఖోఖో పోటీల్లో 'వాగ్దేవి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- నరసరావుపేట

గత నెల 27న అసోసియేషన్ ఆధ్వర్యంలో నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఖో ఖో అండర్ -18 పోటీల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ఆ కళాశాల డైరెక్టర్ రాయల శ్రీని వాసరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను ఘనంగా సన్మానించారు. రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటిన తమ కళాశాల విద్యార్థులు, కర్నూలు జిల్లా ఆత్మకూరులో ఈ నెల 9 నుండి 11 వరకు జరిగే జూనియర్ బాలబాలికల అంతర్ జిల్లాల ఖోఖో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు.

'విద్యాజ్యోతి' మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-కారెంపూడి

మండల కేంద్రమైన కారెంపూడి లోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జగనన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్స్ ను జడ్పిటిసి షేక్ షఫీ గురువారం అందించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి, షేక్ ఆరిఫ్, అశం భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు యకశిరి వెంకటేశ్వర్లు విద్యా కమిటీ చైర్మన్ గోపి ,అంతరగడ్డ ఏసోబు తదితరులు ఉన్నారు. **సత్తెనపల్లి రూరల్:** మానసిక ఒత్తిడిని జయిస్తే విజయం సొంతమవుతుందని సత్తెనపల్లి ఎంపిపి యలవర్తిపాటి జైబున్ బీ విద్యార్థినులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10 తరగతి విద్యార్థిను లకు జగనన్న విద్యా జ్యోతి స్థడీ మెటీరియల్స్ గురువారం పంపిణీ చేశారు. **నూజెండ్ల:**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో జగనన్న విద్యా జ్యోతి పుస్తకాలు పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు.

అట్రాసిటీ కేసుల్లో పురోగతిపై సమీక్షా సమావేశాలకు వినతి

ప్రజాశక్తి- నరసరావుపేట:

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో నెలకు ఒకసారి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలోని పురోగతిపై ఎస్సీ కమిషన్ సమీక్షా సమావేశాలు నిర్వహించి బాధితులకు తక్షణమే న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ సభ్యులు కట్టె పోగు బసవ రావును కోరారు. వివిధ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు నరసరావు పేటకు విచ్చేసిన ఆయనను గురువారం స్థానిక పురపాలక సంఘం అతిథి గృహంల మర్యాద పూర్వకంగా కలసి మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ వేగవంతం చేసి నిందితులకు శిక్షపడేవిధంగా బాధితులకు అండగా ఉండాలని తెలియజేశారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల లోని బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందేలా, నరసరావుపేటలో అంబే ద్కర్ భవన్ నిర్మించేందుకు స్థలం కేటాయించేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ బసవరావుకు వినతిపత్రం అందజేశారు.

ఆంధ్రా ఆర్గానిక్స్ సహకారం అభినందనీయం

ప్రజాశక్తి- పెదకూరపాడు: పాఠశాలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఆంధ్రా ఆర్గానిక్స్ సహకారం అభినందనీయమని మాజీ ఎంపిపి ఈదా సాంబిరెడ్డి అన్నారు. గురువారం ఆంధ్రాఆర్గానిక్స్ కంపెనీవారు లక్షా ఇరవై వేల విలువగల ఒకబీరువా, 20 టీచర్ టేబుల్స్‌ను తాళ్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు అందజేశారు.

ర్యాగింగ్‌ను తరిమికొట్టాలి

ప్రజాశక్తి-నరసరావుపేట: తమ కళాశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నడవడికకు ప్రాధాన్య తని స్తున్నామని తిరుమల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ అన్నారు. మండలంలోని జొన్నలగడ్డ పరిధిలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థులకు లీగల్ అవేర్నెస్‌పై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.అంజయ్య మాట్లాడుతూ ర్యాగింగ్ పెనుభూతాన్ని తరిమి కొట్టాలని సూచించారు. గ్రామీణ ఎస్.ఐ ఈ. బాలనాగిరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

రేపు ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ జిల్లా మహాసభ

ప్రజాశక్తి- పిడుగురాళ్ల: ఈ నెల 3 న జరిగే యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభనుజయప్రదం చేయాలని గురువారం మాచర్ల డివిజన్ అధ్యక్షులు ఎం.బాలకృష్ణ కోరారు. నర్సరావుపేటలోని కోటప్ప కొండ రోడ్ లోని ప్రజా సంఘాల కార్యాలయం (సిఐటియు)లో ఈ మహాసభ నిర్వహిం చటం జరుగుతుందన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

తండాల్లో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-రాజుపాలెం

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'ఇదేం ఖర్మ" కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా రాజుపాలెం మం డలం ఉప్పలపాడు శివారు చల్లపల్లి, లక్ష్మీపురం తండాలలో మాజీ శాసనసభ్యుడు వైవీ ఆంజ నేయులు ఆధ్వర్యంలో గురువారం నిర్వ హించారు.



తలార్లపల్లిలో 'గడపగడపకు'

ప్రజాశక్తి- నూజెండ్ల

గ్రామ సచివాలయం పరిధిలోని తలార్లపల్లి, గొల్లపాలెం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తుంటే అందుకు సహకరించకపోగా కోర్టుకు వెళ్ళి అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని ఇలాంటి ప్రతిపక్షం ఉండటం తమ దురదృష్టంగా ప్రజలు భావిస్తున్నారంటూ టిడిపిపై విమర్శలు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి జయరామిరెడ్డి, జెడ్‌పిటిసి రామయ్య, మండల వైసిపి కన్వీనర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ బాధ్యతలను సేవా ధృక్పథంతో నిర్వర్తించాలి

ఉద్యోగ బాధ్యతలను సేవా దకృథంతో నిర్వర్తించ గలిగితే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అన్నారు. నూజెండ్ల మండలం ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వర్తించి పదోన్నతిపై నరసరావుపేట డివిజన్ డి ఎల్ డి ఓ గా పదోన్నతి పొందిన ఎం. వెంకటరెడ్డికి గురువారం సన్మాన కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించారు.

సొంతింటి కల నెరవేర్చుకోండి

ప్రజాశక్తి- పెదకూరపాడు

పేదలందరికీ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడులోని ముస్లిం షాదీ ఖానా సమీపంలో 16 మందికి రెండో విడత జగనన్న కాలనీలో ఇళ్లు మంజూరయ్యాయి. ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు

ముప్పాళ్ల లో ఫించన్లు అందజేత

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల కేంద్రమైనా ముప్పాళ్లలో గురువారం ఎంపిపి పద్మా రామలింగారెడ్డి,జెడ్పీటీసీ శిరిగిరి చంద్రకళ ఇంటిఇంటికి తిరిగి ఫించన్లు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి రావిపాటి నాగేశ్వరరావు,ముప్పాళ్ల, కుందురువారిపాలెం సర్పంచ్లు మెడబలిమి సతీష్,చయికం వెంకటప్పారెడ్డి,మండల వైసీపీ నాయకులు ఎంజెఎం రామలింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

శలపాడులో పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి - చేబ్రోలు

శలపాడు గ్రామంలో వరి పంటకోత ప్రయోగం చేబ్రోలు మండల వ్యవసాయ అధికారులు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. గ్రామంలో కొండపనేని శ్రీరవమ్మ పోలంలో 5/5మీటర్స్‌లో పంట కోత ప్రయోగం నిర్వహించగా దిగుబడి 10.020. కేజీలు రాగ ఎకరాకు 22 బస్తాలు చొప్పున దిగుబడి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు , ఏయస్ఓ సుబ్బయ్య, మండల వ్యవసాయధికారి బి. శ్రీనివాస్ నాయక్ , ఏఈఓ సునీత, వాసవి, భావన,రాకేష్, రత్న బాబు, రిలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ సిబ్బంది , గ్రామ రైతులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కొల్లిపర

పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నాబత్తిని శివకుమార్ అన్నారు. మండల పరిధిలోని చక్రాయపాలెంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రభుత్వ అందజేస్తున్న పథకాలను గురించి వివరిస్తూ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బి.పోతురాజు ,అద్దంకి బోసుబాబు, సర్పంచి చందు బాబురావు, ఆర్ బాలరాజు, అడపాల నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు, చంద్రారెడ్డి ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఈమని రామారావుకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - తాడేపల్లి

రామారావుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్కే

ఇటీవల కాలికి దెబ్బతగిలి ఇంటివద్దనే ఉంటున్న రాజధాని సిపిఎం నాయకులు ఈమని రామారావును ఉండవల్లిలోని ఆయన నివాసానికి వెళ్ళి స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

'ఇదేం కర్మ మన రాష్టానికి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొల్లిపర

మండల పరిధిలోని బొమ్మువానిపాలెం గ్రామంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జన జాగృతి యాత్ర (బాదుడే బాదుడు) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలతో కూడిన కరపత్రాలను గ్రామంలో ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. అనంతరం 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' పోస్టరు ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమవరపు చిన్నకోటిరెడ్డి, కొల్లి శివరామిరెడ్డి,గుది బండి గోవర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు

ఫౌండ్రి ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పాండు రంగాచారి కన్నుమూత

ప్రజాశక్తి- మంగళగిరి

మంగళగిరి ఫౌండ్రి ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, అసోసియేషన్ మాజీ కార్యదర్శి డి పాండు రంగాచారి (70 గురువారం తెల్లవారుజామున గుండెపోటు వచ్చి ఇంట్లోనే మృతి చెందారు. పట్నంలోని ఎన్‌సిసి రోడ్లో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పాండురంగాచారి భౌతికయానికి అసోసియేషన్ సభ్యులు, పలువురు జర్నలిస్టులు పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నూతన ప్రణాళికకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -దుగ్గిరాల

మాట్లాడుతున్న జడ్‌పిటిసి మేకతోటి అరుణ

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్లాన్ (జిపిడిపి)నూతన ప్రణాళిక 2023-24నకు శిక్షణ తరగతులను గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ప్రారంభమైయ్యాయి. 5 రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమం మొదటి రోజు పెనుమూలి కంఠం రాజు , కొండూరు , తుమ్మపూడి , చిలువూరు గ్రామాల్లో జరిగింది. ఈ శిక్షణకు ప్రజా ప్రతినిధులు, సచివాలయాల పంచాయతి పరిధిలోని 29 శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి మేకతోటి అరుణ మాట్లాడుతూ విధి నిర్వహణకు ఈ శిక్షణ తరగతులు ఎంతోగానో మేలు చేస్తాయని అన్నారు. ఏవైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి దానభోయిన రూపవాణి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఎంపిడిఓ కుసుమ శ్రీదేవి మాట్లాడుతూ గతంలోని అన్ని శాఖల నిధులు కలిపి నూతన ప్రణాళిక తయారు చేస్తారని తెలిపారు. ప్రణాలిక అమలు చేయడానికి ఫ్రంట్‌లైన్ వర్కర్స్ 9 బృందాలు విభజిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఒపిఆర్ డి శ్రీనివాసరావు ,తుమ్మపూడి సర్పంచ్ షేక్ అజీజూన్ తదితరులు పాల్గొన్నారు.

'స్పందన'ను సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంటిఎంసి కమిషనర్ శారదా దేవి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్రతి సోమవారం ఉదయము 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు , కార్పోరేషన్ పరిధిలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు వారి వారి సమస్యలను అర్జీలు రూపంలో ఇవ్వవచ్చునని తెలిపారు. అధికారులు, సచివాలయ సిబ్బంది అందరు పాల్గొని అర్జీలను స్వీకరించి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్రతీ నెల మొదటి మూడు సోమవారాలు మంగళగిరి కార్యాలయంలో, నాల్గవ సోమవారం తాడేపల్లిలోని జోనల్ కార్యాలయం వద్ద అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. అలాగే మంగళగిరి కార్యాలయంలో ప్రతి రోజు ఉదయం 11 నుండి 12 గంటలవరకు తిరిగి సాయంత్రం 4 నుండి 5 గంటలవరకు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. కావున నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు ఈ స్పందన కార్యక్రమమాన్ని సద్వినియోగ చేసుకోవాలని ఆమె కోరారు.

కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్కే

ప్రాతూరులో పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో పారిశుధ్య పనులను, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి గురువారం తెల్లవారుజామున ఐదు గంటలకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే కార్మికులతో మాట్లాడుతూ తడి.. పొడి చెత్త, ప్లాస్టిక్లను ఎలా సేకరిస్తున్నారని కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్, తడి.. పొడి చెత్తను వేరువేరుగా వాహనాల్లో వేయాలని స్థానిక ప్రజలకు ఆయన సూచించారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలని అధికారులకు ఆయన సూచించారు. అనంతరం వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ ఎంపిటిసి రెడ్డి బత్తుల సత్యనారాయణ రెడ్డి, గ్రామ నాయకులు ప్రాతూరు కోటేశ్వరరావు, సంకురు మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

బాపూజీ విద్యాలయంలో రేపు గీతా జయంతి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మంగళగిరి నగర పరిధిలోని బాపూజీ విద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీన గీతా జయంతి ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు బాపూజీ విద్యాలయం చైర్మన్ ఎ.తులసీరామ్ యాదవ్ తెలిపారు. ఆత్మకూరు బాపూజీ విద్యాలయం ప్రాంగణంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ ఈఉత్సవానికి ముఖ్యఅతిథిగా శ్రీమాన్ రాంమురారి దాస్ వారి బృందంచే గీతా పారాయణ మహాయజ్ఞం బాపూజీ విద్యాలయ కళా ప్రాంగణంలో జరుగుతుందన్నారు. సాయంత్రం 7 గంటలకు గీత వితరణ, మహా ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు. బాబూజీ విద్యాలయ కరస్పాండెంట్ ఎర్రకుల సుజాత, ఉపాధ్యాయులు ఆనందరావు ఝాన్సీ లక్ష్మి భాయ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మాట్లాడుతున్న తహశీల్దార్ డి. పద్మనాభుడు

మండలంలోని ఫిరంగిపురం వన్ రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ డి పద్మనాభుడు, మండల వ్యవసాయ అధికారి కే. రమణ కుమార్‌లు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ డి.పద్మనాభుడు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం, జీడీసీఎంఎస్ వారి ఆధ్వర్యంలో ధాన్యం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తారని తెలిపారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2060 లు అనగా 75 కేజీల బస్తా రూ.1545లకు, సాధారణ రకం క్వింటాలు రూ.2040లు, 75 కేజీలు రూ.1530 లకు కొనుగోలు చేస్తారని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కే.రమణ కుమార్ మాట్లాడుతూ వరి కోసిన రైతులందరూ ధాన్యాన్ని నీడలో ఆరబెట్టుకొని 17 శాతం కంటే తక్కువ తేమ ఉన్న ధాన్యాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు , ధాన్యం కొనుగోలుకు కేటాయించిన వాలంటీర్ల ద్వారా వారి వారి కల్లాలలోనే కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో మండలంలోని అన్ని గ్రామాల వ్యవసాయ సహాయకులు, వరి కొనుగోలు కేంద్రానికి సంబంధించిన వాలంటీర్లు జిడిసిఎంఎస్ నుంచి టెక్నికల్ అసిస్టెంట్లు , డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు

అంగన్‌వాడీ కేంద్రాలలో కందిపప్పు కొరత

ప్రజాశక్తి- పెదనందిపాడు: మండలంలోని అంగన్‌వాడీ సెంటర్లకు కందిపప్పు కొరత తీవ్రంగా వేధిస్తుందని పలువురు మధ్యాహ్న భోజన కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో, చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రెండు నెలలుగా కందిపప్పు సరఫరా లేకపోవడం వల్ల, కూరగాయలు కొని వండటం ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. ప్రభుత్వం కూరగాయలకు ఒక పిల్లవాడికి రూ.1.75 పైసలు, గర్భిణులకు 3 రూపాయలు, తాలింపు గింజలకు ఒక పిల్లవాడికి రూ.25 పైసలు, గర్భిణీకి రూ.75 పైసలు మాత్రమే ఇస్తున్నారని, ఇవి పెరిగిన ధరలతో ఏ మాత్రం సరిపోవడం లేదని తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వెంటనే కందిపప్పు సరఫరా చేయాలని కోరారు.

సాలిపేట పిహెచ్‌సిలో న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి- తెనాలి:స్థానిక సాలిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. సదస్సులో పారా లీగల్ వాలంటీర్ యర్రంశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ హెచ్‌ఐవి బాధితుల పట్ల వివక్ష చూపరాదని, వారిని ఏ విధంగా బాదించినా చట్ట ప్రకారం శిక్షార్హులేనని చెప్పారు. వారికి ఇళ్లు అద్దెకు ఇవ్వడంలోకానీ, వారు పనిచేసే ప్రదేశంలో కానీ, చికిత్స విషయంలోగాని, ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ విషయంలో గాని వివక్ష చూపకూడదన్నారు . వ్యాధి గ్రస్తులు తనకు హెచ్‌ఐవీ సోకిందని కచ్చితంగా బయటకు చెప్పాల్సిన అవసరం లేదని.. అయితే ఏదైనా న్యాయపరమైన అంశాలలో కోర్టు అడిగినప్పుడు మాత్రమే చెప్పాల్సి ఉంటుందని చట్టం చెబుతోందన్నారు. ఎయిడ్స్ సోకిన వ్యక్తి గురించి వ్యాదిగ్రస్తుడని ప్రచారం చేసినా నేరమేనన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కిషోర్, ఏ యన్‌యమ్‌లు, ఆశాలు, స్థానికులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షులుగా రుద్రరాజు నియామకంపై హర్షం

ప్రజాశక్తి- మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా గిడుగు రుద్రరాజు ఎన్నికయ్యారు. రుద్రరాజు అధ్యక్షుడిగా ఎన్నిక పట్ల యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగళగిరి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తాయి సుధీర్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రుద్రరాజు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో స్పోక్స్ పర్సన్‌గా ఎమ్మెల్సీగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారని, కోర్ కమిటీకి సలహాదారునిగానూ వ్యవహరించారని అన్నారు. వైయస్సార్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరు తెచ్చుకున్నారని తాయి సుధీర్ గుర్తు చేశారు. ఆయన ఏపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన వెంటనే యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రాకేష్ రెడ్డిని వర్కింగ్ కమిటీలోకి తీసుకున్నారని అన్నారు. రుద్రురాజు యువతకు ప్రాధాన్యతను ఇస్తారు అనటానికి ఇది ఓ సంకేతంగా సుధీర్ చెప్పారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ ఆంధ్రప్రదేశ్‌లోని 175 నియోజకవర్గాల్లోనూ యువతకు ప్రాధాన్యతనిచ్చి కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని తీసుకొస్తారని తెలిపారు. తాను ఇకపై మరింత చురుగ్గా కార్యక్రమాల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు.

6న మాలల ధర్మ యుద్ధం సభ

ప్రజాశక్తి -తెనాలి: ఈ నెల 6న స్థానిక మార్కెట్ కూడలిలోని అన్నాబత్తుని పుర వేదికపై నిర్వహిస్తున్న మాలల ధర్మ యుద్ధం సభను జయప్రదం చేయాలని తెనాలి వేమూరు నియోజకవర్గం మాల మహానాడు కన్వీనర్లు సంకే బ్రహ్మారావు, చల్లపల్లి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రభుత్వం మాదిగ,మాల కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి వాటికి నిధులు కేటాయించలేదని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలు పథకాలకు మళ్ళించారని, పాఠశాల విద్యకు పేదలను దూరం చేశారని, గత మూడున్నర ఏళ్లలో పేదల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు.

జిడిసిసిబి ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కాకుమాను సొసైటీ రైతులకు రుణాలివ్వాలి

జిడిసిసిబి ఛైర్మన్‌కు రైతు సంఘం వినతి - సత్వరమే ఇవ్వాలని ఛైర్మన్ ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు

కాకుమాను సొసైటీ పరిధిలోని పెదనందిపాడు, కాకుమాను మండలాల రైతులకు రుణాలివ్వాలని జిడిసిసి బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులుకు ఎపి రైతు సంఘం నాయకులు, రైతులు విన్నవించారు. ఈ మేరకు ఛైర్మన్‌ను గురువారం బ్రాడీపేటలోని బ్యాంకులో కలిసి వినతిపత్రం అందచేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెదనందిపాడు, కాకుమాను మండలాల రైతులకు కాకుమాను సహకార సొసైటీలో రుణాలు మంజూరు చేస్తున్నారని, కానీ గతేడాది కాకుమాను సహకార సొసైటీలో అధికారులను అవినీతి ఆరోపణలతో సస్పెండ్ చేశారని చెప్పారు. అయితే సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు రుణాలు ఆపేశారని, దీంతో రైతులు అధిక వడ్డీలకు రుణాలు ప్రైవేటు వారి దగ్గర తీసుకోవాల్సి వస్తోందని తెలిపారు. రైతుల ఇబ్బందులు గమనించి రుణాలు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన ఛైర్మన్ కాకుమాను సొసైటీ అధికారులతో ఫోన్ మాట్లాడి వెంటనే రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి రైతుకీ సొసైటీలో రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

మాచర్ల మున్సిల్ ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా రఘురామిరెడ్డి

నేడు బాధ్యతల స్వీకరణ - దీర్ఘకాలిక సెలవుకు ఛైర్మన్ కిషోర్

ప్రజాశక్తి-మాచర్ల

మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్ ఆనారోగ్య కారణాలను పేర్కొంటూ తన పదవికి దీర్ఘకాలికంగా సెలవు పెట్టారు. ఈ మేరకు కమిషనర్ రమణబాబుకు గురువారం లేఖను అందజేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాచర్ల పురపాలక సంఘానికి 31 వార్డులకుగాను 31 వార్డులూ వైసిపి ఏకగ్రీవంగా గెలుచుకుంది. తురకా కిషోర్ గతేడాది మార్చి 18న మున్సిపల్ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల నాటి ఒప్పందాల్లో భాగంగా తురకా కిషోర్ ఏడాదిన్నర పని చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా వైస్‌ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. శుక్రవారం మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ విప్,

నేడు బాధ్యతలు చేపట్టనున్న బోయ రఘురామిరెడ్డి, కమిషనర్‌కు సెలవు లేఖ ఇస్తున్న ఛైర్మన్ తురకా కిషోర్

ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో రఘురామిరెడ్డి బాధ్యతలు స్వీకరిస్తారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో కౌన్సిలర్‌గా గెలుపొందిన రఘురామిరెడ్డి కౌన్సిల్‌లో వైసిపి పక్ష ఫ్లోర్ లీడర్‌గా వ్యవహరించారు.

సివిల్ సప్లయిస్ కార్మికులకు కూలి రేట్లు పెంచాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు, గుంటూరు రూరల్, పెదకాకాని, వట్టిచెరుకూరు, ఫిరంగిపురం మేడికొండూరు మండలాల చౌక ధరల దుకాణాలకు నిత్యావసర సరుకులు సరఫరా చేస్తున్న హమాలీలకు కూలి రేట్లు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల సివిల్ సప్లయిస్ గోడౌన్ వద్ద గురువారం ధర్నా చేశారు. అనంతరం సివిల్ సప్లయిస్ గోడౌన్ నుండి ఎన్టీఆర్ బొమ్మ వరకూ ప్రదర్శన చేశారు. ధర్నాకు మేస్త్రీ కోటయ్య అధ్యక్షత వహించగా యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల కూలి రేట్ల వేతన ఒప్పందం ముగిసిపోయి ఆరు నెలలు గడుస్తున్నా డీలర్లు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరికాదన్నారు. డీలర్స్ అసోసియేషన్‌కు ఇప్పటికే రెండుసార్లు వినతిపత్రం ఇచ్చామని, సివిల్ సప్లయిస్ ఎమ్‌డి, డిఎస్‌ఒకు కూడా వినతి పత్రాలు ఇచ్చామని, అయినా పెంచలేదని చెప్పారు. పిఎఫ్, ఇఎస్‌ఐ లాంటి సౌకర్యాలు కల్పించట్లేదని, సమయాభావం లేకుండా అర్ధరాత్రి 12 గంటల వరకూ పని చేయిస్తున్నారని తెలిపారు. వేతనాలు తక్షణమే పెంచడంతోపాటు పిఎఫ్, ఇఎస్‌ఐ, బోనస్ సౌకర్యాలు కల్పించాలని, రాత్రి 8 గంటల తర్వాత పని చేయించకూడదని డిమాండ్ చేశారు. నిరసనలో కొండలు, ఇర్మియా, కృష్ణ ,రమేష్, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

మహాప్రభో.. మా వల్ల కాదు..!

- రాజధాని పేదలకు పింఛను అందించలేమంటున్న వాలంటీర్లు
- ఇప్పటికే పనిభారంతో సతమతం అవుతున్నామని ఆవేదన

ప్రజాశక్తి - తుళ్లూరు

'ఇప్పటికే పని భారంతో సతమతమవుతున్నాం. అది చాలదన్నట్లు ఒకటో తేదీ నుండి రాజధాని గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే అమరావతి సామాజిక జీవనభృతి రూ.2,500 కూడా పంపిణీ చేయాలంటున్నారు..' అని వాలంటీర్లు వాపోతున్నారు. ఇప్పటి వరకూ ప్రభుత్వం రాజధాని గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు రూ.2,500ను సిఆర్‌డిఎ ద్వారా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తోంది. డిసెంబర్ 1 నుంచి వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఎంపిడిఒ ఎ.శ్రీనివాసరావు వద్దకు బుధవారం వెళ్లిన వాలంటీర్లు తమ గోడును వెళ్లబోసుకున్నారు.

ఉద్యోగస్తులమని చెబుతూ అమరావతి సామాజిక భృతి రూ.2,500ను ప్రభుత్వం వాలంటీర్లకు ఇవ్వకుండా తొలగించిందని, ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రూ.5 వేల వేతనంతో వెట్టిచాకిరీ చేస్తున్నామని, ఏ కారణం చేతనైనా వాలంటీర్ విధుల నుంచి తప్పుకుంటే కొత్తవారిని నియమించకుండా ఉన్న వాలంటీర్‌పై అదనపు పనిభారం మోపుతున్నారని వాపోయారు. వాస్తవానికి అమరావతి సామాజిక పింఛను రూ.2,500 మూడు నెలలవి పంపిణీ చేయాల్సి ఉండగా ఒక్క నెల పింఛనే చేయాలంటున్నారని, దీనివల్ల లబ్ధిదార్ల నుండి తమకు ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదనకు గురయ్యారు. వేతనం రూ.5 వేలతో సంబంధం లేకుండా అమరావతి సామాజిక ఫించను రూ.2,500 ఇవ్వాలని, రూ.5 వేల వేతనంతో పాటు ఒక్క నెల అమరావతి సామాజిక పింఛను, రూ.2,500 జమ చేస్తే నమ్మకం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాల్లో కోత పెట్టవద్దని వేడుకున్నారు. అయితే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వాలటీర్లు పని చేయాల్సిందేనని, పంచాయతీల వద్దా నిధుల్లేవని ఎంపిడిఎ బదులిచ్చారు. సిఆర్‌డిఎ అధికారులూ నిధుల్లేవంటున్నారని, గ్రామాల్లోని 175 మంది పారిశుధ్య కార్మికుల సంగతే అర్థం కావడం లేదని అన్నారు. చెత్త ఊడ్చే పని కూడా తమనే చెయ్యమనేలా ఉన్నారంటూ వాలంటీర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఎంపిడిఒ శ్రీనివాసరావు ఎదుట గోడు వెళ్లబోసుకుంటున్న వాలంటీర్లు

బాల్‌బ్యాడ్మింటన్ జిల్లా జట్టుకు 'నిర్మల' విద్యార్థులు

ప్రజాశక్తి - వినుకొండ : బాల్ బ్యాడ్మింటన్ అండర్-14, అండర్-17 ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపికలు మండలంలోని చీకటిగలపాలెం ఏపీ మోడల్ స్కూల్‌లో ఇటీవల నిర్వహించగా వినుకొండలోని నిర్మల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు సాయి, రోహిత్ కుమార్ అండర్-14 విభాగ ంలో జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో ఆసిఫ్ ఎంపిక య్యాడు. వీరిని హైస్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ డెన్నిస్, హెచ్‌ఎం సిస్టర్ రాణి, సిస్టర్ చిన్ని అభినందించారు. ఈ మేరకు పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా నిర్మల ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్లు సాధిస్తున్నారని, బాల్ బ్యాడ్మింటన్‌లోనూ మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ పదిమంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఆడారని, ఇద్దరు జాతీయ స్థాయిలో రాణించారని తెలిపారు. విద్యార్థులతోపాటు బాల్ బ్యాడ్మింటన్ కోచ్ జోనా నాయక్, శ్రీనివాస్‌ను అభినందించారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీలకు బొగ్గరం విద్యార్థినులు

ప్రజాశక్తి-ఈపూరు

నరసరావుపేట ఎస్‌ఎస్‌ఎన్ కాలేజీలో ఇటీవల నిర్వహించిన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టు పోటీల్లో బొగ్గరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.ఉమాచంద్రిక, బి.మౌనిక ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గ్రానైట్ పరిశ్రమ నుండి వెలువడే వ్యర్థాల వినియోగంపై ప్రాజెక్టు రూపొందించారని, ఈనెల 9, 10 తేదీల్లో గూడూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి ప్రదర్శనల్లో వీరు పాల్గొననున్నారు. విద్యార్థినులను సైన్స్ గైడ్, టీచర్ చిర్రా లక్ష్మీనరసమ్మ, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వీరప్పయ్య, పిఎంసి కమిటీ ఛైర్మన్ జి.రమేష్‌బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ స్థాయి చెస్ పోటీలకు కెఎల్‌యు విద్యార్థిని

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

చదరంగంలో అత్యంత ప్రతిభ కనబరిచిన వి.తోషిలి 42వ జాతీయ చెస్ మహిళా సీనియర్ ఛాంపియన్‌షిప్‌నకు ఎంపికైనట్లు కెఎల్ విశ్వవిద్యాలయం క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ గురువారం తెలిపారు. చెన్నయ్‌లో నిర్వహించే మహిళా సీనియర్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత కోసం నవంబర్ 29, 30న గుంటూరులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ మహిళా సీనియర్ చెస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కెఎల్ వర్సిటీ ఎంబిఎ మొదటి సంవత్సరం విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు హరికిషోర్ తెలిపారు. తోషిలి సాధించిన ప్రశంసా పత్రాన్ని క్రీడల అసోసియేట్ హరికిషోర్‌తోపాటు విద్యార్థుల సంక్షేమ విభాగం డీన్ హబీబుల్లాఖాన్ గురువారం అందించి అభినందించారు. వర్సిటీలో జరిగిన అనేక పోటీల్లో ఇప్పటికే ప్రతిభ చూపిన తోషిలి జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలని ఆకాంక్షించారు. తోషిలిని వర్సిటి విసి డాక్టర్.జి.పార్థసారధివర్మ, ప్రో.వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, జిరిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, డీన్ విద్యార్థి సంక్షేమ అధిపతి డాక్టర్ హనుమంతరావు, పీడీ అభినందించారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న తోషిలి

పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ పోస్టర్ విడుదల

కె.ఎల్.విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకల పోస్టర్‌ను విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్.జి.పార్థసారధివర్మ గురువారం విడుదల చేశారు. ఈనెల 17న జరిగే కార్యక్రమంలో 1993-97 విద్యాసంవత్సరంలో కె.ఎల్. విశ్వవిద్యాలయంలో చదివిన వారంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ప్రో. వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, నైపుణ్యా అభివృద్ధి డీన్, శిక్షణాధికారి డాక్టర్ ఎ.శ్రీనాథ్, నియామకాల డీన్ డాక్టర్ ఎన్‌బివి. ప్రసాద్, డైరెక్టర్ అకడమిక్ పరిశోధన, డాక్టర్ బిటిపి మాధవ్, పూర్వ విద్యార్థుల సంబంధాల డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య పాల్గొన్నారు.